
# నెలలు నిండని కోరిక

డా॥ కె. వివేకానందమూర్తి



అంబరం నీలి చీనాంబరంలా వుంది.

వెన్నెట్లో మెరుస్తూ లచ్చిమి కళ్ళల్లో లక్ష కాంతుల్ని నింపుతోంది.

పెరట్లో దోసపందిరి నానుకుని చంద్రుడి ప్రకాశాన్ని చూసి ఆనందిస్తున్న లచ్చిమి కళ్ళు కలకల్లాడుతున్నాయి.

పందిరంతా చందురుడి వెలుగులో విరగకాసిన దోసకాయలతో నిండుగా, బరువుగా. నెలలు నిండిన లచ్చిమిలాగే వుంది.

రేపే పున్నమి.

పున్నమి చంద్రుడి కోసం ఎదురు చూడ్డంలో కన్నులు దోసకాయలు కాసినట్లుంది ఆ పందిరి.

ప్రకృతి అలా ఖరీదైన బంగారంలా పచ్చగా. ధగధగా మెరుస్తున్నా, లచ్చిమి

---

*ఒక్కటైన ఇద్దరి కోరిక వొకరి కడుపులో వొదిగి యెదుగుతోంది. అయితే, మనసులో కోరికను ఘాతుకంగా గర్భస్రావమయింది మరి కడుపులో పెరుగుతున్న కోరిక?*

---

కాలం మాత్రం గాలిలో దీపంలా దినం గానే వెలుగుతోంది. ఉన్న తృప్తి ఒక్కటే - పేదరికం తనసూ. భర్తనూ ఎప్పటి కప్పుడు ఎగతాళి చేస్తున్నా. తమ యిద్దరి మధ్య పెనవేసుకుపోయిన అనురాగబంధం మాత్రం సడలిపోకుండా క్షణ క్షణం బిగువైపోతూ వుండడమే.

లచ్చిమి సంసారం పెద్దదేమీ కాదు. తనూ, భర్త. అంతే. మరో కొన్ని రోజులు దేవుడి కరుణిస్తే ముగ్గురు. వారికున్నదల్లా—ఆ పల్లె చివరలో చిన్న గుడిసె. ఆ గుడిసె ముందు కాస్త నేల. అప్పుడప్పుడు ఆ నేలమీద పడే చిరు వెన్నెల. ఏ భాగ్యాలూ లేకపోయినా సౌభాగ్యంగా బ్రతకాలనే పేద కోరిక.

లచ్చిమి భర్త చలమయ్య. దొరదగ్గర కొలువు చేస్తాడు. ఉదయాన్నే చద్దికూడు తిని వెళ్తాడు. రోజంతా చేసిన కాయకష్టాన్ని వెచ్చించి, పొద్దుగూకగానే తామిద్దరికీ ఆ పొద్దుకి సరిపడె తిండిగింజలు సంపాదించి గుడిసె చేరతాడు. తను వండి పెడుతుంది. తెల్లారుతుంది.

రోజూ చలమయ్య కూలి చెయ్యాల్సిందే. గుడిసె గడవాల్సిందే. కూలి చేస్తేనె కూడు. భర్త గుడిసె చేరితేనే కూడు.

పొద్దుకూకగానే భర్త ఆ రోజుకి సరిపడే జొన్నలు అస్తాడు. తను జొన్న గటక చేసి పెడుతుంది. వారికి ఏరోజూ గటక లేకుంటే గుటకపడదు. గుటక పడకపోతే కటకట తప్పదు.

లచ్చిమి ఆకాశాన్ని చూస్తూ ఆలోచిస్తోంది—

"గదేందో? దినాం కష్టం. దినాం గటక. దినాం జీయితం!!!"

"గేయ్ లచ్చమ్మ! ఏమ్ జేస్తున్నవ్? దా! దా! గింజలు పొయిమీద బెట్టు? పస్తూంటె దొర మల్లి పని సెప్పిండు. సేనాసేపైంది. ఆకలి బేకారు జేస్తంది మల్ల."

భర్త పిలుపుతో లచ్చిమి ఆలోచనల్నించి తెప్పరిల్లింది. గబగబా వచ్చి చలమయ్య చేతినంచి అందుకుంది." నిళ్ళు గాదున్నై. కాళ్లె గడుక్కురా!" 'అని గుడిసె లోకి వెళ్ళింది. అదే వంటగది.

చలమయ్య కాళ్ళూ. చేతులూ కడుక్కున్నాడు. వెన్నెల్లో దోసపాదును చూసుకున్నాడు.

"ఓ లచ్చమ్మ! గియ్యాల పాదుకు నీళ్లు బెట్టినవా?" పాదును ఆప్యాయంగా పరికిస్తూ బిడ్డకి పాలిచ్చావా? అని అడిగినట్టు అడిగాడు పొయ్యి వెలిగిస్తున్న భార్యని.


ఉచితం ఉచితం ఉచితం

**తెల్ల మచ్చలు**

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చల రంగు మా ప్రఖ్యాత ఔషదం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును, అటుపైన మామూలు చర్మమువలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితముగా పంపెదము. వెంటనే వ్రాయండి.

JIWANKALYAN ASHRAM-8
P. O. KATRI SARAI (GAYA)



**కాలిక్యులేటర్లు**

ఎలక్ట్రానిక్ కాలిక్యులేటర్లు పాకెట్ సైజు. డెస్క్ సైజు ప్రింటర్ మోడల్స్‌లో రెడీ స్టాకు లభించును.

ఫోన్ : 74216

**సోనో విజన్,**

ఏలూరు రోడ్డు. విజయవాడ-2.

SUVARNA



KANTA CHAP

శ్రావణ మాసము- రంజాన్ పండుగల సందర్భంలో బొంబే డైయింగ్ వారి పోలిస్టరు షర్టింగులు. సరిక్రొత్త ఉత్పత్తి పోలిస్టరు వూలు సూటింగ్స్. 100% పోలిస్టరు జార్జెటు చీరెలు. ఆకర్షణీయమైన డిజైన్లు ఖరీదు చేసి బిల్లు అమౌంటుపై అందమైన ఉచిత బహుమతులు పొందండి.

ఇట్లు

**బొంబే డైయింగ్ షో రూం**

**శ్రీ లక్ష్మి, కొత్తగూడె**



**అందరినీ అలరించే సినీ వారపత్రిక**

**"జ్యోతిచిత్ర" చదవండి**



**రు. 5000-00 విలువగల బహుమతి గెలవండి**


ఎంట్రీ ఫీజు లేదు. ముగింపు తేదీ : 3

సహాయమునకు
మొత్తం 102

| | | | |
|---|---|---|---|
| 24 | 30 | 27 | 21 |
| 19 | 29 | 32 | 22 |
| 28 | 18 | 23 | 33 |
| 31 | 25 | 20 | 26 |

మొదటి బహుమతి : జెమ్ టెలివిజన్, వెస్పా స్కూ రు. 3000/- నగదు. రెండవ బహుమతి : టేపురికార్డు ప్లేయర్, మూడవ బహుమతి : (250 లేదా ఎక్కువ) ట్రాన్సిస్టర్, అమెరికన్ డిజైన్డ్ చీరలు. టెరీకాట్ పాం లేదా పోలియస్టర్ షర్ట్ పీస్ సగం ధరపై. మొదట మరియు రెండవ బహుమతి ఇతరవాటిలో వేరుగా వున్న బడును. అదే విధంగా వున్నదానికి మూడవ బహుమతి. అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైన బద్ధమైనది. తెల్లకాగితంపై నమూనాలోవున్న రీతిగా పదహారు గళ్ళుగీచి 19 నుంచి 34 (ముప్పదినాలుగు) వరకుగల అంకెలను ఒకసారి మాత్రమే నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటు కూడినా మొత్తం 106 (సు యును. ఫలితాలు ప్రకటించిన తరువాత గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ ఫీ. టకు తెలియపర్చబడును. ఇంటిమేషన్ లెటరులో తెలియపర్చిన విధంగా బహు బడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొదటగా అందుకు స్పెషల్ బహుమతిగా రు. 101/- నగదు ఇవ్వబడును.

Sales Manager :
International Textorium (



. బెట్టన- వుప్పా...." పౌ య్యి
. బదులిచ్చింది లచ్చిమి.

మయ్య గుడిసె వెలుపల కూర్చుని
ముట్టించాడు.

తడి మస్తిష్కంలో ఆలోచనలు
గవందరగా తొందర తొందరగా ఒక
ఒకటి తోసుకురాసాగాయి. చల
లోచిస్తున్నాడు—

నియాలోమల్ల గందరికి తిప్పలె
ద్రయ్య - ఎన్నెల కాయాల్న.
- మెరవాల్న. సీకటి- గుయ్యాంం
. మనిషి - మొహనతో
. దినాం కస్టంజేస్తైనే మల్ల
రికేటిది. ఏమ్ జీయితమో.
దేవుడు గీత గీసిండు. నేను
నడుస్తుంటిని. మల్ల నేను ఏ గీతా గియ్య
కున్నా నా పెండ్లం మాత్రం నా అడుగు
లోనె అడుగు బెత్తది. మల్ల గదేగదా నా
బేకారు జీయితంలో జర్ర అదురుస్టం...."

"ఇగో—మల్ల గటక వొండుడు జేసినా
రా అయ్యో తిందుగాని" లోపల్నించి భార్య
పిలిచి. చలమయ్య ఆలోచనల్ని అవతలికి
తోలింది.

అతను లేచాడు.

ఇద్దరూ ముద్దుగా ముద్దలు తిన్నారు.

లచ్చిమి ఆరుబైట చాప పరిచింది.

భార్యాభర్తలిద్దరూ వెన్నెల మజ్జిగ
తాగుతూ వెల్లకిలా పడుకున్నారు.

ఇద్దరిమధ్యా మధురమైన నిశ్శబ్దం.

అమాయకంగా. పేదగా నోరు మూసు
కున్న శబ్దం.

చలమయ్య పిలిచాడు.

"లచ్చిమీ!"

"ఊఁ."

"నిద్దరా?"

"నాకా?" నవ్వు- "కొలువు జేసి జేసి
వచ్చినవ్- మల్ల నీకే రావాల్న నిద్ర."

"గాదు. నాకోసం జూ:నవ్ లే జూసి
జూసి కళ్ళు గిట్ల నొప్పి జేసినయ్యోమో
నని."

"బావుందయ్యో పరాషకం మల్ల! నీ
కోసం జూడకబోతె మరెవ్వరి కోసం
జూస్తను!"

"జూస్తవు సర్లే! లచ్చిమి! ఇదో- ఇటు
తిరుగు- నే నొక్కటడుగుత. మనసుపూరా
యిప్పి జెపవా?"

"ఊఁ-"

"ఊ- గంటే?"

"మల్ల అడుగమంటినిగద!"

"ఏంలే— గిట్లసూడు లచ్చమ్మ! మల్ల
కడుపుతో వున్నోలకు గెవ్వేవో కోరిక
లుంటయంటరుగద—నువ్వైతే గింతదాకా
నన్నేం గోరకుంటివి, గదేందా? అని ఆలో
చిస్తుండ."

"బాగుంది మల్ల. మన గోర్కెలు తీరే
టియా ఏంది?"

"అట్లగాదు - పెండ్లానివిగందా, మల్ల నే
మగన్నిగందా, దినాం మనమిట్లనె వుంటం.
నీవా మొదటిసారి కడ్పుతో వున్నవ్. నా
కయితే నా గోరికలు దీరకున్నా నీ కోర్కె
దీర్చాలనుండె.

"గదెందుకో?"

"గింతకు ముంగల మల్ల నా కోర్కె
దీర్చినవ్ గద"

లచ్చిమికి అమాంతం సిగ్గు ముంచు
కొచ్చింది.

"ఏం—గమ్మునుండవ్?" చలమయ్య.

"ఊఁ"

"అడుగు మరి!"

"......................"

"అరె—"

"వద్దులే అయ్యో! నువ్ దినాం గిట్ల
నా పక్కనుంటె సరిపాయె."

"ఏం- నేనేం పెండ్లం కోర్కె దీర్చలేని
బేకారోణ్ణనుకుంటివా? అరె- అడుగు.
మంటె" వొత్తిడి చేశాడు.

"గాడ మనిషికి ఏం గోర్కెలుంటయ్?"

"గదే నేనడుగుతాంటె-"

"నేనడుగన-"

"అయితే జూసు—నే జెప్తా-అల్ల దోస
పాదులే—మూన్నెల్ల కితం యేసిన. ఎట్ల

/. విలువగల బహుమతులు గెలవండి. ఎంట్రీ ఫీజు లేదు

: వాచీలు, కెమెరాలు, టేపు రికార్డర్, రికార్డ్ ప్లేయర్స్, జపాన్ మోడల్
ఏదో ఒక బహుమతి. కన్సొలేషన్ బహుమతి : అమెరికన్ డిజైన్ చీరలు
అమ్మకం ధరపై. ఇతర వాటితో వేరుగా వున్నదానికి మొదటి బహుమతి. అదే
న్నదానికి కన్సొలేషన్ బహుమతి ఇవ్వబడును. ఇది అమ్మకం అభివృద్ధి పథకం.
తీర్మానం ఖాయమైనది మరియు న్యాయరీత్యా చట్టబద్ధమైనది.

38. నిబంధనలు : తెల్లకాగితముపై గడులను నమూనాలో వున్న విధంగా
తయారుచేసి 14 (పదునాలుగు) నుండి 29 (ఇరవైతొమ్మిది) వరకుగల
అంకెలను ఒకేసారి మాత్రమేవాడి ఎటుకూడినా మొత్తం 86 (ఎనుబది
ఆరు) వచ్చునట్లు వేయాలి. బహుమతి గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్
మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. ఇంటిమేషన్ లెట
ర్‌లో తెలియపర్చినవిధంగా బహుమతులు పంచబడును. ఒక కుటుంబం
ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మా కార్యాలయమునకు మొదటగా
కు రు. 101/- ప్రత్యేక బహుమతి ఇవ్వబడును. జ్యూరిస్ డిక్షన్‌లో ఢిల్లీలో
...త 30 రోజులలో ఎంట్రీలు చేరాలి.

| | |
|---|---|
| | 5 |
| | 11 |
| | 6 |
| 3 | 16 |

9406, DELHI-110051.

గాసిందో జూడు. రేపు నే కొలువుకి బోను. మల్లగా దోసకాయలన్ని కోసుకెళ్ళి పట్నంలో అమ్ముతా. పొద్దుగూకి నీకో దోసపండు రంగు సీరె దెస్త-సరేనా?"

"ఎందుకులే—"

"గట్లంటే నాగ్గోప మొస్తది. అసలా పాదు ఏసినప్పుడె నేను గిట్ల అనుకొంటి."

"సర్లె- పొద్దోయింది పండుకో."

"ఎట్లున్నడు కడుపులో బిడ్డ."

"ఛీ!"

"నన్ జెప్పమందువా? ఏయ్ గట్లసూడు. గావిదురుగ కనిపిస్తలే-గా దోసపండు రంగు మాదిరున్నడు. గవునా?"

ఉచ్చిమికి సిగ్గు తెరలు ముంచు కొచ్చాయి.

చలమయ్యకు నిద్ర తెరలు ముంచు కొచ్చాయి.

* * *

తెల్లారింది.

చలమయ్య ఉదయమే లేచి ఉత్సాహంగా తయారయ్యాడు. భార్యాభర్తలిద్దరూ దోసకాయలన్నీ కోశారు. చలమయ్య గంపెడు ఆశతో గంపల్ని నింపాడు. వాటిని ఎండ్ల బండిని బాడుగకు తీసుకొచ్చి బండినిండా పోశాడు.

సాయంత్రం గురించి దోసకాయల్లాంటి పచ్చటి కలలు కంటూ, బండిని తోలు కుంటూ పట్నానికి కదిలాడు.

చలమయ్య దోసకాయల బండి బజారు మధ్యకు చేరింది.

అతను బండిని ఆపి, రోడ్డు వారగా చాపను పరిచి, బండిలో దోసకాయల నన్నిటినీ చాప మీద పోగుచేశాడు. ఎడ్లను విప్పి బండిని పక్కగా నిలిపాడు. బండిలోవున్న గడ్డిని తీసి ఎడ్లకు వేసి, తను దోసకాయల పోగు దగ్గర కూచున్నాడు

"దోసకాయ్! అఠణా కేజీ—దోసకాయ్ అఠణా కేజీ—అచ్ఛామాల్—అఠణా కేజీ"

చలమయ్య అరుస్తూ అమ్మకం ప్రారంభించాడు.

సూర్యుడు నెత్తికెక్కాడు.

చలమయ్య భోజనం చెయ్యలేదు. సోడా తాగి దాహం తీర్చుకున్నాడు!

అప్పటివాకా అయిదు రూపాయలు కూడా రాలేదతనికి. అలాగే అరుస్తున్నాడు. అతడి అరుపులో ఆకలి వుంది, ఆత్మాభిమానంవుంది, ఆలిమీద అభిమానం అయితే అఖండంగా వుంది.

కన్నెర్రగా వున్న సూర్యుడు కాస్త క్రిందికి దిగాడు.

చలమయ్యకు నీరసంగా వుంది. కను రెప్పలు కళ్ళను కప్పడానికి కాస్త తూలు తున్నాయి.

## కార్డుపై గ్లాసు

పట్టుచీరెల గరగరలతోనూ, పెండ్లి పెద్దల కేకలతోనూ షామియానా అంతా హడావిడిగా వుంది. తెల్లవారుఝాము ముహూర్తము కాబటి కునికిపాట్లు పడకుండా వుండేందుకు వేడివేడి టీ అందిస్తున్నారు.



మా దగ్గరకు ట్రేతో టీ గ్లాసులు తెస్తున్న వ్యక్తి ఆ హడావిడిలో అరటి త్రొక్కపై కాలు వేయడంవలన కాలుజారి ట్రేతో సహా క్రిందపడ్డం జరిగింది. అందరూ "అరెరే" అంటూ అతన్ని పైకి లేవనెత్తారు. జరిగినదానికి క్షమాపణలు చెప్తూ, యింక టీ అయిపోయిందన్నట్లుగా నిస్సహాయంగా చూశాడు. వారు ఆ సమయంలో టీ సర్వ్ చెయ్యడంలో మర్యాద కన్నా ముందు కునికిపాట్లు పడేవారిని ఎలర్ట్ చెయ్యాలనే వుద్దేశ్యం కావచ్చు. అప్పటికి ముహూర్తానికింకా అరగంట వ్యవధివుంది. నేను ఒక గ్లాసుతో మంచినీళ్ళు తెప్పించుకుని, జేబులోనుంచి ఒక ప్లేయింగ్ కార్డ్ బయటకుతీసి దగ్గరలోవున్న టేబుల్ పైన కార్డును నిలబెట్టి దానిపై నీటితోవున్న గ్లాసునుంచాను. నీటితో నిండివున్న ఆ గ్లాసు కార్డుపై ఎటూ పడిపోకుండా నిలబడ్డం చూసి అందరూ కరతాళధ్వనులు చేశారు, ఆ క్లాప్స్‌తో టీ త్రాగని మిగతా అతిథులకూ నిద్రమత్తు పూర్తిగా వదలిపోయింది. అప్పటి నుంచీ తెల్లవారుఝామున పెండ్లి ముహూర్తాలంటే భయం

## ఇంద్రజాలం

వేసి గ్రీటింగ్ టెలిగ్రామ్స్ పంపడం అలవాటు చేసుకున్నాను.

ఒక ప్లేయింగ్ కార్డుకు వెనుక వైపు నిలువులో సగము వరకు సింథెటిక్ గమ్ వ్రాసి. వేరొక కార్డు గమ్ వ్రాసినంత వరకు మడచి. బొమ్మలో చూపిన విధంగా అతికించాలి. ఆరిపోయిన తర్వాత వెనుక అతికించిన కార్డు యొక్క సగభాగం ముందు వెనుకలకు ఫ్రీగా కదుల్తుంది. కార్డుపైన వుంచేటప్పుడు వ్రేలితో కార్డు భాగాన్ని ఆధారంగా చేసు చూసేవారికిది ఒకే కార్డుపైన గ్లాసు నట్లు కన్పిస్తుంది. హౌ ఈజ్??

—పెమ్మరాజు దినకర

"ఎట్లిది సెప్ బే!"

చలమయ్య కళ్ళు ఆశగా విప్పారాయి.

"అఠణా కిలో దొర." అన్నాడు. ఎదురుగా పాంటూ, షర్టు వేసుకున్న యువకుడు.

చలమయ్య పంచించిన దోసకాయను చేత బట్టుకొని కర్కశంగా కొరుక్కు తింటు న్నాడు.

"బాంచను దొర - కిలో జోకనా?"

ఆ యువకుడు—"చుప్ బే" అని మారు మాట్లాడకుండా చేతిలో దోసకాయను కొరుక్కుంటూ ముందుకి సాగిపోయాడు.

"దొరా?" అన్నాడు చలమయ్య— "అన్యాయం!" అన్నట్టుగా.

గంట గడిచింది.

దోసకాయల పోగు అలాగే వుంది.

చలమయ్య కంటికి అవి పాలుతాగని పిల్లల్లా ఏడుస్తున్నట్లున్నాయి.

మరో గంట గడిచింది.

చలమయ్య తలయెత్తి చూశాడు.

ఎదురుగా ఆరుగురు వ్యక్తులు ఎత్తు బూటు వేసుకుని ఎత్తుగా వొత్తుగా జుట్లు పెంచుకుని బెల్‌బాటమ్ పాంట్స్, బొమ్మల చొక్కాలు వేసుకుని నిలబడి వున్నారు. వారిలో యింతకు మునుపు దోసకాయ కొరుక్కుపోయిన వ్యక్తికూడా వున్నాడు.

వారంతా ధనవంతుల బిడ్డల్లా వున్నారు.

చలమయ్య ప్రశ్నార్థకంగా వారికేసి చూశాడు. వారెవరూ అతనితో మాట్లాడ లేదు. తలొకరు తలొక దోసకాయ అందు కున్నారు. కరకరా తింటూ చలమయ్య కేసి కొరకొరా చూశారు.

"ఎంత జోకేటిది దొర? అఠణా కిలో!" చలమయ్య తరాజును చేతికి తీసుకున్నాడు.

వారంతా నవ్వారు.

అయినా చలమయ్యకు వాళ్ళ వళ్ళు రా గొడదామనిపించలేదు. వాళ్ళ కాళ్ళు పట్ట కుందామనిపించింది.

తరాల బానిసత్వం చలమయ్య తను వును, మనసును అలా మార్చి వేసింది. ఏమార్చి వేసింది.

"ఏందిరా మస్తి ఎక్కిందా?"

"దిమాగ్ ఖరాబ్ హోగయె క్యా!"

"క్యా సమఝ్ నై రే?"

"బాంఛత్! మేమెవరో దెలిస్తే గిట్ల మాట్లాడుతవ్ బే!"

"అరే! ఛల్!"

"ఛుప్ రహో, సాలే!"

—ఇలా ఆరుగురు ఆరు రకాలుగా తమ ఆభిజాత్యాన్ని అవగతం చేశారు.

చలమయ్య నిశ్చలమయ్య అయిపోయాడు.

వారి మాటలకు ఏమి అనాలో, ఏమి అంటే ఏమవుతుందో అతనికి అంతుబట్ట లేదు. అయితే ఏమీ అనకూడదు అనుకోవడం మాత్రం ఆత్మవంచన అనిపించింది. అవును మరి- చలమయ్య తన భార్యను ఆత్మకంటే ఎక్కువగా అభిమానిస్తాడు. భార్యను అభిమానించడం తప్ప వంచించడం తెలియదతనికి.

"ఏందయ్యా! మీరెవరైతే నాకేంది? బాంచను- రెక్కలు ముక్కలు జేసుకుని మూన్నెల్లు సాకిరిజేసి వీట్ని పండి త్తిమరి. మంచిగ అమ్మకుబోదామని వస్తి. నా ... మీరు పుక్కటుగ నమిలేస్తె నేనెం ...ర!" అన్నాడు.

...ంతే — ఆ ...గురు, తినే దోస ... చలమయ్య ముఖానికేసి విసిరి ... అతను అమ్ముకుందామని పేర్చ ...కాయల రాశిని కాళ్ళతో తన్ని ...రు చేశారు.

చలమయ్య, "దొరా! దొరా!" అని కంగారుపడ్డాడు. కలవరపడ్డాడు. కాళ్ళావేళ్ళా పడ్డాడు.

ఆ బజారులో అదివరకటి చలనం తప్ప ఏ సంచలనం లేదు. మనుషులు మామూలుగా నడుస్తున్నారు. రిక్షాలు, సైకిళ్ళు మామూలుగా తిరుగుతున్నాయి. బస్సులు మామూలుగా పరిగెడుతున్నాయి. ఏ మార్పూ లేదు.

చలమయ్య కష్టించి పండించుకున్న దోసకాయలు అల్లరి పిల్లలా అటూ ఇటూ పరిగెట్టాయి.

రోడ్డంతా దోసకాయల మయం.

అంతలో ఒక సిటీ బస్సు అటువేపు దూసుకుపోయింది. దోసకాయలన్నీ ఆ బస్సు టైర్ల క్రిందపడి పసిపిల్లల్లా నలిగిపోయాయి. అతని ఆశలా తునాతునకలైపోయాయి.

అందరికీ అది ఒక దృశ్యంలా అనిపించలేదు.

కానీ చలమయ్యకు మాత్రం జరిగిందంతా ఘోరంగా ఘోరాతిఘోరంగా అనిపించింది.

అతను క్షణం నిశ్చేష్టుడయ్యాడు.

'గిట్లెందుకు జరిగింది? ఏంది గిది? నేం జేసిన పాపం ఏంది? నిండు కడుపుతో వున్న నా లచ్చిమి కోరిక ఏం గావాలె? నాలాంటోల్లకు గీ దునియా సూపించె ఆసరా గిదేనా? మల్లగదే అయితే నే బేకారోణ్ణా? వొద్దు- నాలోటోల్లకు గిట్ల ఏ పొద్దు జరుగరాదు....' యిలా చలమయ్య మస్తిష్కంలో రకరకాల ఆలోచనలు రద్దీగా తిరిగాయి.

ఆలోచనలు ఆగేంతలోనే చలమయ్యను ఏదో చైతన్యం ఆవహించింది.

అతను హఠాత్తుగా లేచి నిలబడ్డాడు.

ఆరుగుర్నీ తీక్షణంగా చూశాడు.

ఒక్క అంగలో పక్కన నిలబెట్టిన బండి కొయ్యను లాగి చేతికి తీసుకున్నాడు.

రెప్పపాటు కాలాన్ని వృథా చెయ్యకుండా ఆరుగుర్నీ ఆ కొయ్యతో అదే పనిగా బాదాడు.

ఎవరి తల పగులుతోందో, ఎవరి కాలు విరుగుతోందో తెలుసుకోలేనంత వేగంగా వాళ్ళను చావ చితక కొట్టాడు.

నలుగురు పరిగెట్టి పారిపోయారు. ఇద్దరు రక్తం మడుగులో అపస్మారకం అయ్యారు.

ఇప్పుడు—ఇప్పటికీ...

ఇప్పుడు మూగారు ప్రజలు. ఇప్పుడు నోళ్ళు విప్పారు మూగ ప్రజలు..

ఇద్దరు పోలీసులు ఆదరాబాదరాగా వచ్చి చలమయ్య రెక్కలు పట్టుకుని "నడు!" అన్నారు.

"గిదేందయ్యా' నేనే నేరంజేసిన? నన్నెక్కడికి బట్టుకబోతరు? నన్నేంజేస్తరు? — యింటికాడ నా ఆడది నిండు కడుపుతో వుందయ్యా! — నా కోసం జూస్తందయ్యా! నన్నిడిచి పెట్టండయ్యా! బాంచను,— నేనం దప్పు జేసిన - యిడువండయ్యా - కాల్మొక్తా!-" చలమయ్య రోదన జనారణ్యరోదనే అయింది.

కాసేపటికి—

చీకటి పడింది.

బజారు సద్దుమణిగింది.

పోలీసు స్టేషన్లో కటకటాల వెనుక అమాయకంగా కన్నీరు కారుస్తున్న చలమయ్య చేతులు ఊచల్ని పట్టుకుని వణుకుతున్నాయి.

ఈ రాత్రికూడా అంబరం నీలి చీనాంబరంలాగే వుంది. లచ్చిమి ఈ రోజుకూడా పెరట్లో పందిరి గుంజ నానుకుని వెన్నెల కోసం ఆకాశంలోకి ఎదురు చూపులు చూస్తోంది.

తన భర్త ఇప్పుడో, మరికొద్ది సేపట్లోనో వస్తాడని. మంచిచీరె కొని తెస్తాడని అనుకుంటోంది.

అలా అనుకొంటూండగా ఆమె చెక్కిళ్ళు ఎరుపెక్కాయి. ఆ ఎరుపు చూసి ఓర్వలేని పున్నమి చంద్రుడిని ఒక నల్లటి మేఘం కప్పేసింది.

ఆ చీకటిలో తన భార్య అలా కదలిక లేని సిడలా నిలబడిపోయిందని. పాపం. కటకటాల వెనుక కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్న చలమయ్యకేం తెలుసు? ★

